ప్రజాశక్తి

శుక్రవారం 28 జూన్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



రామోజీరావు ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కెపి.సారథి

కోరలు చాస్తోంది...

✿జగ్గయ్యపేట, వత్సవాయిల్లో వంద దాటిన కేసులు ✿తాజాగా మరో నలుగురు ఆసుపత్రిలో చేరిక



జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార కోరలు చాస్తోంది. జగ్గయ్యపేట మండలం అన్నవరం, బూదవాడ, చిల్లకల్లు, గండ్రాయి, ముక్త్యాల, రావిరాల, షేర్ మహమ్మద్ పేట, వేదాద్రి గ్రామాలు, జగ్గయ్యపేట పట్టణంలో 16 ప్రాంతాలు, వత్సవాయి మండలం భీమవరం, సింగవరం, మక్కపేట, మంగోల్లు, వత్సవాయి, వేములనర్వ, దేచు పాలెం, గోపినేనిపాలెం, పెద్ద మోదుగుపల్లి గ్రామాల్లో వ్యాధి ప్రబలింది. ఇప్పటికే ఈ ప్రాంతాలలో అతిసార కేసులు వంద దాటాయి. ఆరుగురు మృత్యుపడ్డారు. గురువారం కొత్తగా నాలుగు కేసులు నమోదయ్యాయి. కొత్తగా నమోదైన నలుగురితో కలిపి అతిసారబారిన పడిన సంఖ్య 116కు చేరింది. వీరిలో 94 మంది కోలుకుని వివిధ ఆస్పత్రుల నుండి డిశ్చార్జి అయ్యారు. మరో 18 మందిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు. మరో 10 మంది జగ్గయ్యపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట, చిల్లకల్లు, వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి.

(పూర్తి వివరాలు 4వ పేజీలో)

నేడు సిపిఎం బృందం పర్యటన

జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అతిసార ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సిపిఎం బృందం పర్యటించనుంది. ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార ప్రబలిన గ్రామాల్లో బాధితులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కె.సుబ్బరావమ్మ, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సోమోజు నాగమణి తదితరులు పరామర్శిస్తారు. అతిసార ప్రబలడానికి గల కారణాలను పరిశీలిస్తారు.

రామోజీరావు ఛాయాచిత్ర ప్రదర్శన

తిలకించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్, పద్మ విభూషణ్ గ్రహీత రామోజీరావు సంస్మరణ సభ గురువారం కృష్ణా పెనమలూరు మండలం కానూరు వందడుగుల రోడ్డు అనుమోలు గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, సినీ ప్రముఖులు, రామోజీరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రామోజీరావు జీవిత విశేషాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు మంత్రులతో కలిసి తిలకించారు. ఆయన పుట్టిన నివాసం, విశాఖపట్నంలో ఈనాడు ఆవిర్భావం, సినిమా నిర్మాణం, ఈటీవీ మీటీవీ ఆవిష్కరణ, సమాచార హక్కు చట్టం పరిరక్షణపై ఉద్యమ సమావేశాలు, సారాపై సమరం, తుపాను బాధితులకు సేవా కార్యక్రమాలు, సినీ రాజకీయ ప్రముఖులతో కలిసి ఉన్న అరుదైన చిత్రాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తొలుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి రామోజీరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు నారా లోకేష్, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

మైలవరంలో ఉద్రిక్తత

ఫ్లెక్సీ తొలగింపుపై టిడిపి గ్రూపుల మధ్య తోపులాట

ప్రజాశక్తి - మైలవరం : ఫ్లెక్సీల తొలగించటంపై టిడిపిలోని రెండు గ్రూపుల మధ్య గురువారం రాత్రితోపులాట జరిగింది. ఈ ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. టిడిపి తరపున శాసనసభ్యునిగా ఎన్నికైన వసంత కష్ణ ప్రసాద్ బుధవారం మైలవరంలోని తన కార్యాలయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో కొంతమంది అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆయనకు స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేశారు. వీటిలో ఒకటి తెలుగు యువత నాయకులు లంక లితీష్ యూత్ ఆధ్వర్యంలో పాత సిఐ కార్యాలయం ఎదురుగా టీ హౌస్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఆ టీ హౌస్ నిర్వాహకులు.... ఎంఎల్‌ఎ వసంత కార్యక్రమం అయిపోయినందున బ్యానరును తొలగిస్తామని, స్టాల్‌కు వచ్చే వారికి ఇది ఇబ్బందిగా ఉందని టిడిపిలోని మరో నాయకుడైన కటారి



మైలవరంలో పరస్పరం తోసుకుంటున్న టిడిపిలోని రెండు గ్రూపుల వారు

ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కార్యక్రమం అయిపోయినందున టీ హౌస్‌కు అడ్డుగా ఉంటే తీసుకోండని కటారి ఉమా చెప్పారు. దీంతో గురువారం అక్కడ బ్యానర్‌ను తొలగించారు. అయితే బ్యానర్‌ను తొలగించటానికి మీరెవరని లితీష్ గ్రూపునకు చెందిన సుమారు 100 మంది వరకు అక్కడికి చేరుకొని మరో

(మిగతా 2లో)

ముమ్మరంగా ఖరీఫ్ పనులు

- పంట సాగు రుణ ప్రణాళిక ఖరారు
- లక్ష్యం రూ. 5,863 కోట్లు
- కాల్వలకు నీటి విడుదలపై స్పష్టత కరువు
- రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఖరీఫ్ వ్యసాయ పనులను రైతులు ముమ్మరం చేశారు. ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లాలోని 4 లక్షల 8 వేల 923 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ ప్రకటించింది. దీనికి అనుగుణంగానే బ్యాంకులు రుణ ప్రణాళికలను ఖరారు చేశాయి. ఈ సీజన్‌లో రైతులకు పంట రుణాలు రూ.3,734 కోట్లు, టర్మ్‌లోన్స్ రూ.2,129 కోట్లు ఇవ్వాలని నిర్ణయించాయి. అయితే రుణ ప్రణాళికలో కౌలు రైతులకు చోటు దొరకలేదు. రుణ ప్రణాళికలు రూపొందినా పంటల సాగుకు అవసరమైన నీటి విడుదలపై స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈ ఏడాది జూన్ 25 వరకు కృష్ణాజిల్లాలో సగటు వర్షపాతం 103 మిల్లీ మీటర్లు నమోదైంది. బుధవారం ఉదయం 8.30 నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు (గడిచిన 24 గంటల్లో)



కృష్ణాలోని 25 మండలాల్లో సగటున 33.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుడ్లవల్లేరులో అత్యధికంగా 84.2 మిల్లీ మీటర్లు నమోదు కాగా, అత్యల్పంగా కోడూరులో 6.6 మిల్లీ మీటర్లు నమోదైంది. జూన్లో సాధారణ వర్షపాతం 77 మిల్లీ మీటర్లు కాగా, ఈ ఏడాది 133.1 మిల్లీ మీటర్లు ఉంది. ఈ వర్షాలను ఆధారంగా చేసుకునే జిల్లాలో ఇప్పటి వరకు 25,611 ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగు చేపట్టారు. గత ఏడాది ఇదే సమయానికి వెదసాగు విస్తీర్ణం 23,976.11 ఎకరాల్లో చేపట్టారు. అంటే గతేడాదికన్నా ఇప్పుడు 1,634.89 ఎకరాలు అధికం. తాజాగా కురిసిన వర్షాలతో వెద పద్ధతిలో వరి సాగు విస్తీర్ణం

(మిగతా 2లో)



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ జి.సృజన

అభివద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి

ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమంపై కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఎన్‌టిఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేకంగా దష్టిసారించాలని కలెక్టర్ డాక్టర్ జి.సజన సూచించారు. గురువారం న్యూఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్‌లలో పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశానికి కలెక్టర్ సజన.. అధికారులతో కలిసి నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ గత అక్టోబర్‌లో 100 ఆకాంక్షిత బ్లాకులను ఎంపిక చేయగా.. ఈ జాబితాలో ఎన్‌టిఆర్ జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఉన్నాయి. ఈనేపథ్యంలో ఆకాంక్షిత బ్లాక్‌లలో వివిధ

(మిగతా 2లో)

విజయవాడలో దారుణం

ప్రేమకు అడ్డు వస్తున్నాడని యువతి తండ్రిని హత్యచేసిన ఉన్మాది

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలో దారుణం జరిగింది. గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో విజయవాడ కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీ సింధూ భవన్ వద్ద కిరాణా షాపు వ్యాపారి శ్రీరామ్ ప్రసాద్ హత్యకు గురయ్యారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కృష్ణలంక ఎస్ఐ దుర్గారావు కథనం ప్రకారం... గొల్లపూడికి చెందిన శ్రీరామ్ ప్రసాద్ కుమార్తె, విద్యాధరపురంనకు చెందిన మణికంఠ కలిసి చదువుకున్నారు. ఈ క్రమంలో ప్రేమిస్తున్నానంటూ ప్రసాద్ కుమార్తెను మణికంఠ వేధిస్తున్నాడు. ఆమె వెంటపడుతున్నాడు. దీంతో యువతి కుటుంబ సభ్యులు అతడిని మందలించారు. వేధింపులను నివారించడానికి ప్రయత్నించిన ఆమె తండ్రి శ్రీరామ్ ప్రసాద్ ప్రయత్నించాడు. దీంతో తమ ప్రేమకు శ్రీరామ్ ప్రసాద్ అడ్డు వస్తున్నాడని కోపం పెంచుకున్న మణికంఠ ఘాతుకానికి పాల్పడ్డాడు. కృష్ణలంక బృందావన్ కాలనీ సింధూభవన్ వద్ద కిరణా షాపు నడుపుతన్న ప్రసాద్‌ను కత్తితో నరికి హత్య చేశాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కృష్ణలంక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మణికంఠ పరారీలో ఉన్నాడు.

1న పింఛన్ల పంపిణీకి సిద్ధం : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : జూలై ఒకటో తేదీన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉన్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ అధికారులతో నీరబ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ జి. సజన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,35,477 మంది పింఛనుదారులకు రూ.160.53 కోట్ల మొత్తాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అదేరోజు పూర్తిస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్కో ఉద్యోగికి 50 గహాల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. అదనంగా ఉద్యోగులు అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని అధికారులకు స్పష్టం చేశామన్నారు. మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారుల్లో, 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్‌దారులకు మొత్తం రూ.7 వేల అనగా జులైకు సంబంధించి రూ.4 వేలు, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున బకాయిలు మొత్తం రూ.3 వేలు పంపిణీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మిగిలిన క్యాటగిరీలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు. డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివద్ధిలో భాగస్వాములుకండి

కలెక్టర్ డాక్టర జి.సృజన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, విజయవాడ : జిల్లా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో ప్రజలకు పారదర్శకమైన సేవలందించడంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను సాధిస్తూ జిల్లా సమగ్రాభివద్ధికి సమష్టిగా కషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.సజనను ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు గురువారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడుతూ గతంలో విజయవాడ సబ్ కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ఎంతో సహకరించారన్నారు. సంక్షేమానికి, అభివద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో నడిపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి సమగ్రాభివద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ పారదర్శకత, నిబద్ధతతో సేవలందిస్తూ జిల్లా యంత్రాంగం అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు ఉద్యోగులు సదా సిద్ధంగా ఉంటారన్నారు. అత్యంత కీలకమైన విజయవాడలో అధికారులు, ఉద్యోగులు సమర్థవంతంగా సేవలందించి జిల్లా అభివద్ధిలో కీలక భాగస్వాములమవుతామని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇక్బాల్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్‌కే నజీరుద్దీన్, వి.రాజశేఖర్, వేమూరి ప్రసాద్, దిలీప్ కుమార్, కె.మధుసూదనరావు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి సాంబశివ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కే జానీ బాషా, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధి సాయిరాం, ఎన్‌జీవో మాజీ కార్యవర్గ సభ్యులు బి.సత్యనారాయణరెడ్డి, ఎం.నాగార్జున తదితరులు ఉన్నారు.



కలెక్టర్ డాక్టర జి.సృజనకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నేతలు సాగర్ తదితరులు

షేక్ రాజా ఆస్పత్రిని పరిశీలించిన ఎంఎల్ఏ సుజన

ప్రజాశక్తి- వన్‌టౌన్ : ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి వైద్య అధికారులకి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అన్నారు. రాష్ట్ర ఎన్నికల్లో పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం సుజనా చౌదరి మొట్టమొదటి సారిగా షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిని గురువారం పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న పేషంట్లతో వైద్యం ఏ విధంగా అందుతోందని, వైద్య సిబ్బంది సహకరిస్తున్నారా లేదా వైద్య సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు అని ఆరాతీశారు. ఏ ఆరోగ్య సమస్యతో ఆసుపత్రికి విచ్చేశారు, మందులన్నీ ఇస్తున్నారా, రక్త పరీక్షలు ఏ విధంగా సేకరిస్తున్నారు అనే విషయాలపై నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో వైద్య అధికారులతో సుజనా చౌదరి తగు



సూచనలు చేశారు. ఆసుపత్రికి విచ్చేసిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, మంచి మందులు ఇవ్వాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ శాంతి కిరణ్‌కు తెలియజేశారు. ఆస్పత్రిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా కో-ఆర్డినేటర్ (హెల్త్ సర్వీసెస్) చిన కోటి నాయక్‌తో చర్చించారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన 'పెన్' నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేయాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదర్శి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్... మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఏపీ సెక్రటేరియట్‌లోని లోకేష్ ఛాంబర్లో 'పెన్' సంఘ నేతలు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ అడ్వైజర్ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, కోశాధికారి టీవీ రంగారావు తదితరులు ఉన్నారు.



మొదటిపేజీ తరువాయి

ముమ్మరంగా ఖరీఫ్ పనులు

పెరగనుంది. అయితే కాల్వలకు నీరు విడుదల చేయకపోవడంతో బోరు మోటార్లు అందుబాటులో ఉన్న పొలాల్లో వరి నారుమళ్లు పోశారు. తాజాగా వర్షాధారంగా నారుమళ్లు పోస్తున్నారు.

నీటి విడుదలపై స్పష్టత కరువు

2024-25 ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లాలో 4 లక్షల 8 వేల 923 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ప్రధాన పంటగా అత్యధిక విస్తీర్ణంలో వరి సాగవుతోంది. ఈ పంట సాగుకు నీటి వినియోగం ఎక్కువ అవసరమవుతుంది. వరి నాట్లు వేయడానికి బోర్ల కింద, వర్షాధారంగా నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. నాట్లు వేయడానికి పులిచింతల ప్రాజెక్టులోని నీటినిగానీ, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కాల్వకు గోదావరి నీటినిగానీ ప్రకాశం బ్యారేజీకి విడుదల చేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు నీటి విడుదలపై స్పష్టత లేకుండా పోయింది. బ్యారేజి నుండి దిగువకు కృష్ణా తూర్పు కాల్వ, రైవస్, బందరు, ఏలూరు కాల్వలకు నీటిని విడుదల చేయాల్సి ఉంది. సాధారంగా ఖరీఫ్ ప్రణాళికలు రూపొందే క్రమంలోనే జలవనరుల శాఖ సాగునీటి సలహామండలి సమావేశం నిర్వహించి, నీటి విడుదలపై ప్రకటన చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ ఏడాది కృష్ణానదిపై ఉన్న పులిచింత ప్రాజెక్టులో గానీ, గోదావరిలో పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి గానీ అవసరమైన నీరు లేదని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నీటి విడుదలపై స్పష్టత లేకుండా పోయింది. దీంతో వ్యవసాయ పనులు చేపట్టినా మధ్యలో నీరు లేక ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు ఒకింత ఆందోళన చెందుతున్నారు.

అభివృద్ధి ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి

సూచికల్లో ప్రగతిపై నీతి ఆయోగ్ సీఈవో సూచనలు చేశారు. అదేవిధంగా సంపూర్ణతా అభియాన్ కింద ఆరు సూచికల్లో ప్రగతికి అనుసరించాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సజన క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో 9 రంగాలు, 40 సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతోపాటు నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో సమర్థత చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంపూర్ణతా అభియాన్ చొరవ కింద ప్రధానంగా గర్భిణుల రిజిస్ట్రేషన్, వారికి ఆరోగ్యపరంగా అవసరమైన సేవలు అందించడం, పోషకాహారం అందించడం, హైపర్ టెన్షన్, మధుమేహం స్క్రీనింగ్, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందించడం, ఎస్‌హెచ్‌జీలకు రివాల్వింగ్ ఫండ్ సూచికలపై ప్రత్యేకంగా దష్టిసారించాలన్నారు. జులై 1 నుంచి మూడు నెలలపాటు ప్రత్యేకంగా కషిచేసి ఈ సూచికలకు సంబంధించి 100 శాతం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జులై 4న ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి.. లోగో ఆవిష్కరణ, సెల్ఫీ స్టాండ్‌లు వంటివి ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ జి.సజన సూచించారు. వర్చువల్ సమావేశంలో సీపీవో వై.శ్రీలత, పెనుగంచిప్రోలు ఎంపీడీవో సాయి హర్ష, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో పి.ఉమాదేవి, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో ఉద్రిక్తత

టిడిపి నేత ఉమామహేశ్వర రావుతో, టీ హౌస్ నిర్వాహకులతో గొడవకు దిగారు. పార్టీలు మారి వచ్చిన మీరు ఇక్కడ పెత్తనాలేంటని ఉమామహేశ్వరావుపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంలో రెండు గ్రూపుల మధ్య మాటామాటా పెరిగి ఉమా ట్రాక్టర్ షెడ్ వద్ద ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న వారిని చెదరగొట్టారు.



టిడిపి గ్రూపులను చెదరగొడుతున్న పోలీసులు

ఎన్‌టిఆర్ ట్రస్ట్ స్కూలులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలులో ఉన్న ఎన్టీఆర్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 6,7 తరగతుల్లో చేరే ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. తద్వారా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను డే స్కాలర్సుగా 6,7 తరగతుల్లో ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. కావున అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో వచ్చి పరీక్షకు హాజరు కావాలని కోరారు.



జలదీశ్వరుని సన్నిధిలో ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశ్రమలు, వాణిజ్య శాఖ, పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ గల్లా వాణీమోహన్ ఘంటసాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బాలపార్వతి సమేతే శ్రీ జలధీశ్వర స్వామి ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ లాంచనలోతో కష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ దేవాలయ వస్త్రం, ప్రతిమతో వాణి మోహన్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చావాలి కష్ణకిషోర్, ఉమా మహేశ్వరావు, తదితరులు పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : పేద విద్యార్థుల ప్రోత్సహించే ప్రతిఒక్కరూ స్ఫూర్తి ప్రదాతలే అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. బుధవారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని బంధలాయి చెరువు గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుద్ధ ప్రసాద్ తో పాటు ఆయన తనయుడు మండలి వెంకట్ రామ్ ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. లండన్‌కు చెందిన గ్రామవాసి పుప్పాల ధనుంజయ్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన స్టూడెంట్స్ కి ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి దాతల సహాయం తోడుకావడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే విద్యా బోధన లభించడంతోపాటు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గురువాక శేషబాబు, ఆ పార్టీ నాయ కులు గుడివాక శివరావు, గ్రామ కన్వీనర్ కమ్మిలి మారిబాబు, టిడిపి నాయకులు కొండవీటి లోకేశ్వరరావు, ఎంఈఓ శివశంకం, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదుకు వినతి పత్రం అందజేశారు. రైతుల సంఘం జిల్లా నాయకులు బుద్ధ ప్రసాద్ స్వగహానికి విచ్చేసి గత ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన కౌలు రైతుల చట్టాన్ని రద్దుచేసి 2011 రైతుల చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు మరీదు సురేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, సభ్యులు మరీదు మధుసూదన్‌రావు, బెజవాడ నాగేశ్వరరావు, బెజవాడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం : వెనిగండ్ల



డ్రైనేజీలో సిల్ట్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ - కంకిపాడు రోడ్డులో రూ.7.88 లక్షల నిధులతో చేయనున్న డ్రైనేజీ సిల్ట్ తొలగింపు పనులను వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 19,20,23,24 వార్డుల పరిధిలో జరిగే సిల్ట్ తొలగింపు పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివద్ధి పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి అపరిష్కతంగా ఉన్న డ్రైనేజీలో సిల్ట్ తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడివాడ, గుడివాడ చుట్టుపక్కల గ్రామాల్లో రహదార్లు బాగు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతులు వస్తాయన్నారు. గుడివాడ చుట్టుపక్కల 23 గ్రామాల పరిధిలో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు నూతన ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో మొదటి ప్రాధాన్యతగా పట్టణంలోని మురుగు డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు, పంట కాలువలు, మురిగు నీటి డ్రైన్లలో పూడిక తీత పనులకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దారం నరసింహారావు పాల్గొన్నారు.

'వర్ల' పుట్టినరోజు వేడుకలు



పమిడిముక్కల మండలంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పెదపారుపూడి : పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పుట్టినరోజు సందర్భంగా పెదపారుపూడి గ్రామంలోని హ్యాపీ హోమ్ వద్ధాశ్రమంలో వద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. భూషణ గుల్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు స్పన్ పైప్స్ అధినేత పోలిశెట్టి నాగ సురేష్ వద్ధాశ్రమంలోని 150 మంది వద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం వద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వర్ల కుమార్ రాజాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దూ ళ్ళువాని గూడెంలో పామర్రు నియోజకవర్గ ఎస్సీ సాధికార సంఘ అధ్యక్షుడు దగాని లెనిన్ ఆధ్వర్యంలో ఎలిమెంటరీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోనూ కుమార్ రాజా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వేమూరి నేతాజీ, పిడుగు ఏసుబాబు, గంట కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుట్టినరోజును పురస్కరించుకొని మండల పరిధిలోని చోరగుడి సచివాలయంలో ఉయ్యూరు గ్రేస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి అన్నారు. రోగులకు బిపి, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంగళరావు, చోరగుడి గ్రామ కార్యదర్శి తాళ్లూరు వెంకటరమణ, కందిమల్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి : సర్పంచ్

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి ప్రజలకు సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారి తెలిపారు. బుధవారం తాగునీటి పథకాలను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ తాగునీటి పథకాలను పరిశీలించి వాటి మరమ్మత్తులకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న మంచినీటి ట్యాంకుల క్లీనింగ్ కార్యక్రమాన్ని పంచాయతీ పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితర సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.





రమ్యకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రమ్యకృష్ణ మృతికి సంతాపం

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతికి బాపులపాడు మండల పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల టీడీపీ నాయకులు పలువురు సంతాపం తెలిపారు. శిర్డీ నుండి గన్నవరం వస్తున్న రమ్యకష్ణ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర సాగు నీటి సంఘల సమైక్య అద్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కష్ణ, రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహణ కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకష్ణ (35) షిర్డీలో కారు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. రమ్యకష్ణ భౌతిక కాయాన్ని శుక్రవారం ఉదయం తన స్వగ్రామమైన పెద్దావుటపల్లి వస్తుందని, అనంతరం అంత్య క్రియలు జరుగు తాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రమ్యకృష్ణ మరణం పార్టీకి, ఆమె కుటుంబానికి తీరని లోట,ని ఆమె కుటుం బానికి అన్నివిధాలా పార్టీ సహాకారం ఉంటుందని అన్నారు.

రైతులకు పావలా వడ్డీకే రుణాలివ్వాలి



ప్రజాశక్తి-గన్నవరం : రైతులకు ఐదు లక్షలు వరకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెలగపూడి ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట రైతు సంఘం పిలుపు మేరకు రైతు సమస్యలు పై గన్నవరం తహసీల్దార్ పవన్ కుమార్‌కు జిల్లా రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాటుతూ ప్రభుత్వం ప్రక టించిన సాగు సాయం 20 వేలు ఈ ఖరీఫ్‌లోనే అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కాలువలు, మేజర్ మైనర్ కాలువలతో పాటు డెల్టా ప్రాంతాలలో మురుగు నీటి కాలువల మరమ్మతులు చేయాలని కోరారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు అనుగుణంగా స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 3 లక్షలు పంటకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలన్నారు .ఈ కార్యక్రమంలో గన్నవరం మండల రైతు సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రామ చంద్ర జోషి,మంచికంటి సాంబయ్య, యం నాగేశ్వరవు,ఎన్ బాబురావు, కటవరపు విజయరావు పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుడివాడరూరల్: ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావుకు గుడివాడ మండల వాసులు గురువారం ఘన నివాళులు అర్పించారు. గుడివాడకు కూతవేటు దూరమైన పెదపారుపూడిలో జన్మించిన రామోజీరావు తన స్వయం కృషితో అంచలంచెలుగా ఎదిగి ఎందరికో ఉపాధి చూపిన మార్గదర్శిగా కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ శివారు కానూరులోని అనుమోలూ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సస్మరణ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పత్రికా రంగంలో విలువలతో కూడిన జర్నలిజం నడిపిన రామోజీరావు లాంటి వారు అరుదైన వ్యక్తిగా పలువురు కీర్తించారు.

కోరలు చాస్తున్న అతిసార

- జగ్గయ్యపేట, వత్సవాయిల్లో వంద దాటిన కేసులు
- తాజాగా మరో నలుగురు ఆసుపత్రిలో చేరిక
- ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ అధికారులు కాలయాపన
- నియంత్రణకు చర్యలు నామమాత్రం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో అతిసార కోరలు చాస్తోంది. జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం, బూదవాడ, చిల్లకల్లు, గండ్రాయి, ముక్త్యాల, రావిరాల, షేర్ మహమ్మద్ పేట, వేదాద్రి గ్రామాలు, జగ్గయ్యపేట పట్టణంలో 16 ప్రాంతాలు, వత్సవాయి మండలంలోభీమవరం, సింగవరం, మక్కపేట, మంగోల్లు, వత్సవాయి, వేములనర్వ, దేచు పాలెం, గోపినేనిపాలెం, పెద్ద మోదుగు పల్లి గ్రామాల్లో ప్రబలింది. ఇప్పటికే ఈ ప్రాంతాలలో అతిసార కేసులు వంద దాటాయి. జగ్గయ్యపేట పట్టణం, మండలంలో అతిసారతో ఆరుగురు మరణించారు. జగ్గయ్యపేట పట్టణం శాంతినగర్‌కు చెందిన సట్టు శివన్నారాయణ (38), డాంగే నగర్‌కు చెందిన ఉమ్మినేని రంగయ్య (65), బూదవాడ గ్రామానికి చెందిన గుగులోతు జమ్మా (65), వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి సత్యవతి (70), చిల్లకల్లు గ్రామానికి చెందిన తోటపల్లి వెంకటేశ్వర్లు (75), గండ్రాయి గ్రామానికి చెందిన తురక మంగతాయమ్మ (60) మృతిచెందారు.

జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో రోజురోజుకీ అతిసార కేసులు పెరుగుతూనే ఉన్నాయి. గురువారం కొత్తగా నాలుగు కేసులు నమోదయ్యాయి. వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పాము ప్రిన్సి, జగ్గయ్యపేటకు చెందిన భూక్య వెంకటేశ్వర్లు, వలపట్ల సాయి, తెలంగాణ రాష్ట్రం బోనకల్లు మండలం సీతాపురం గ్రామానికి చెందిన ముత్తవరపు రాజమ్మలు అతిసారకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరుగురు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఈ నెల 19వ తేదీ నుంచి నిన్నటి వరకు 116 కేసులు నమోదయ్యాయి. వీరిలో 94 కేసులు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అవ్వగా 18 మందిని విజయవాడ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మరో పది మంది ప్రస్తుతం జగ్గయ్యపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్‌పేట, చిల్లకల్లు వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి.

ఆర్‌డబ్ల్యుఎస్ వైఫల్యం

వర్షాకాలం ప్రారంభంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అప్రమత్తమై గ్రామాలు, పట్టణాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు వాటర్ పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. అతిసార వచ్చిన తర్వాత మేల్కొని ప్రస్తుతం వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణంలో మొత్తం 15 వాటర్ లీకేజీలు గుర్తించామని, వాటిలో 15 పైపులకు మరమ్మతులు చేశామని అధికారులు తెలిపారు. షేర్ మహ్మద్‌పేట గ్రామంలో చెరువు వద్ద గల బావి గ్రామానికి నీరందించే ప్రధాన వనరు. బావి వద్ద గల వాటర్ వాల్స్ డ్రైనేజీ వ్యవస్థకు కిందకు ఉండి పైపుల లీకేజీతో డ్రైనేజీ వాటర్ కలవడంతో ఆ నీటిని తాగిన ప్రజలు వాంతులు, విరేచనాల బారిన పడ్డారు. చెరువు నీరు కలుషితమై ఊట బావిలోకి వెళ్లడంతో పాటు ఇటీవల వర్షాలు పడటంతో బావిలో నీరు కలుషితం అయినట్టు తెలుస్తుంది.


జగ్గయ్యపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

అతిసార రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కాచి చల్లార్చిన నీటిని తాగాలి.
- వంట పాత్రలను వేడి నీటితో శుభ్రం చేయాలి.
- ఆహారం తినే ముందు, తిన్న తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలి.
- నిల్వ ఉన్న పాడైపోయిన ఆహార పదార్థాలు తినకూడదు.
- ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.
- ఓవర్ హెడ్ ట్యాంక్‌లు మూతలు లేకుండా ఉంచకూడదు.
- చిన్న పిల్లలు మురుగు నీటిలో ఆడుకోకుండా చూడాలి.
- దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

పారిశుధ్యం, డ్రైనేజీ అస్తవ్యస్తం

గత వైసిపి ప్రభుత్వంలో నిధులు లేకపోవడంతో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయి. గ్రామ సర్పంచ్ అలంకారప్రాయంగా తయారయ్యారు. పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు మానేసిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ పడకేశాయి. 15వ ఫైనాన్స్ నిధులు గ్రామపంచాయతీలకు సక్రమంగా అందకపోవటంతో వర్షాకాలం ప్రారంభమైనా కనీసం బ్లీచింగ్ కూడా చల్లలేని పరిస్థితి నెలకొంది. ఆరు నెలలకు ఒకసారి డ్రైనేజీలను బయట కార్మికులతో తీయించడం పరిపాటిగా మారింది. మిగిలిన సమయాలలో డ్రైనేజీ కాలువలు తీయకపోవడంతో నీరు నిల్వ ఉండి ఆ నీటిపై దోమలు వ్యాప్తి చెందిన వ్యాధులు ప్రబలుతున్నాయి. అలాగే టిఫిన్ బండ్లు, పానీపూరి, హోటల్స్ కోకొల్లలుగా వెలిసినా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నామమాత్రంగా ఉన్నాయి. అతిసార రావడానికి గల కారణం ఏమిటి అని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అడిగితే తమ శాఖ పరిధిలోని ఎటువంటి లోపం లేదని ఆరోగ్య శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులదే బాధ్యతని, వైద్య శాఖ అధికారులను అడిగితే నీటి వనరుల శాఖ వారిదే తప్పిదమని ఇలా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు.

ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం
డిఎంహెచ్‌ఒ సుహాసిని

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. దీని కోసం గ్రామాల్లో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఒఆర్ఎస్ ప్యాకెట్స్, పారాసెట్ మాల్ వంటి మాత్రలు, అతిసార పట్ల అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచడం జరుగుతుంది. ఇప్పటికే గ్రామాలలో పాఠశాల విద్యార్థులు, తమ సిబ్బందితో అవగాహన ర్యాలీలు నిర్వహించాం.


అధ్వానంగా పారిశుధ్యం


జగ్గయ్యపేటలో వైద్యశిబిరం


వైద్య సేవలను పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ


ఎంఎల్‌ఎకు వినతిపత్రం ఇస్తున్న సత్యబాబు

వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని వినతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్‌లో గల షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిని వంద పడకలు ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. గురువారం పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రికి తనిఖీకి వచ్చిన నేపథ్యంలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ఎమ్మెల్యేను కలిసి ఈ ఆసుపత్రిని 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఎక్కువమంది కొండ ప్రాంతంలో పేద ప్రజలు నివసిస్తుంటారని, వారు ఖరీదైన వైద్యం చేయించుకోలేరన్నానరు. వేలాదిమంది ప్రజలకు అందుబాటులో వున్న షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాల ప్రస్తుతం 25 పడకలతో వుందని, ప్రజల అవసరాలకు సరిపడా వైద్య సేవలు సరిపోవటం లేదని, అన్ని రకాల వైద్య సేవలను అందేవిధంగా ఆసుపత్రిని ఆధునీకరణ చేసి 100 పడకలు సామర్థ్యంతో తగినంత వైద్య సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో తేవాలని సత్యబాబు కోరారు.



మాట్లాడుతున్న విష్ణుబొట్ల కృష్ణకాంత్

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : విష్ణుబొట్ల

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు ఏ రంగంలోవారైనా సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే మంచి విజయాలను అందుకుంటారని రైజన్ సాఫ్ట్ టెక్నాలజీ లిమిటెడ్ ఎండీ విష్ణుభోట్ల కష్ణకాంత్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ మార్కెటింగ్ – అవశ్యకత –అవకాశాలు' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన విష్ణుభోట్ల కష్ణకాంత్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్‌లో విస్తతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. సాంకేతికతపై పట్టు ఉండి సజనాత్మకత, విశ్లేషణాత్మక సామర్థ్యాలను కలిగిన వారు అద్భుతమైన అవకాశాలను పొందవచ్చున్నారు. విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. కొత్తగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు. కాలానుగుణంగా పోటీ పడుతూ ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత ప్రపంచం డిజిటల్ మార్కెటింగ్ దిశగా పరుగులు తీస్తుందని వివరించారు. ఆ దిశగా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను పదును పెట్టి అందులోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమమంలో విభాగాధిపతి రవీంద్ర పాల్గొన్నారు.

ఎక్స్‌అఫిషియో సభ్యునిగా శ్రీరామ్ రాజగోపాల్ బాధ్యతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మున్సిపల్ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జగ్గయ్యపేట పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో ఆయన సంతకం చేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాతయ్యకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ నాగమల్లేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.



కృష్ణా జలాలను పునరుద్ధరించాలని సిపిఎం ధర్నా


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలోని గిరిజన తండాల్లో గత రెండు నెలలుగా కృష్ణా జలాల సరఫరా నిలిచిపోయాయని, వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి, పానెం ఆనందరావు మాట్లాడుతూ మండలంలో కిడ్నీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని 2017 నుండి సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టినట్లు చెప్పారు. ఫలిత ప్రభుత్వాలు ఫ్లోరైడ్ రహిత కృష్ణా జలాలను గ్రామాలలో సరఫరా చేశాయన్నారు. గత రెండు నెలల నుండి కృష్ణా జలాలు నిలిచిపోవడం వల్ల ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులు ఎండిపోయి చుక్కనీరు రావడం లేదన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మళ్లీ నొప్పులు ఎక్కువై తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే నిలిచిపోయిన కృష్ణా జలాలను సరఫరా చేసి కిడ్నీ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని, పైపులైను పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని తహశీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ నాయక్, జమలమ్మ, బిచ్చా తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తొర్రగుంటపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రిటైర్డ్ కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ బాణాల సత్యనారాయణ 50 మంది పేద విద్యార్థులకు ఉపయోగపడే నోటు బుక్స్, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీసాల పరమేశ్వరరావు ఆధ్వర్యంలో తొర్రగుంటపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ సమక్షంలో సత్యనారాయణను సత్కరించారు.



29న మెగా జాబ్ మేళా

- జిల్లా ఉపాధి కల్పనాధికారి దేవరపల్లి విక్టర్‌బాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా ఉపాధి కల్పన శాఖ, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జూన్ 29వ తేదిన శనివారం 9:30 గంటల నుండి మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజ్ నందు మేగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేగా జాబ్ మేళాలో హెటిరో లాబ్స్, పేటియమ్, అరభిందో,యలమంచిలి ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఎన్ సి ఎల్ ఇండస్ట్రీస్,యాక్ట్ ఫైబర్ నెట్,అపోలో,కాస - కియా మోటార్స్,ధ్రువంత్ సొల్యూషన్స్,మాత్రే హెచ్ ఆర్ ఇండియా, డామినీర్ ఇంటీరియర్స్,ఎఫ్ట్రానిక్స్, ఎన్ ఎస్ ఇన్స్టుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, లార్సెన్, టబ్రో లిమిటెడ్ ఎల్ %డ% ఆర్,ఏజోన్ సెక్యూరిటీ సోల్యూషన్స్, బి.జెడ్ ఫైన్సెర్వ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీల్లో పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటిఐ డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగుల పూర్తి బయోడేటా దవ పత్రాలు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జీతభత్యం రూ 14 వేల నుండి 25వేల వరకు వేతనం లభిస్తుందని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు షషష.అఎం.స్త్రశీజ.బఅ వెబ్ సైట్ లో వివరములు నమోదు చేసుకోగలరు.ఇతర వివరములకు 8142416211 (వాట్సప్ కాల్)నెంబర్ సంప్రదించాలన్నారు.

ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ : ఎండిఒ

ప్రజాశక్తి, గుడివాడరూరల్: జూలై ఒకటవ తేది నుంచి అన్ని సామాజిక ఫించన్లు లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన వాలంటీర్లను కొనసాగించాలా వద్దా అనేది ప్రభుత్వం వద్ద నుంచి ఆదేశాలు అందలేదన్నారు. దీంతో సచివాలయ ఉద్యోగులతో జూలై నెలలో ప్రభుత్వం ఇంటి వద్దనే ఫించన్లు అందించడానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనికి గాను సచివాలయంలోని అందరూ ఉద్యోగులను వినియోగించుకొనున్నట్లు ఆమె తెలిపారు. జూలై ఒకటవ తేది ఉదయం 6 గంటల నుంచి లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే ఫించన్లు పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బ్యాంకుల వద్దకు వెళ్లవద్దని ఆమె సూచించారు.

చిక్కవరం రోడ్డులో ప్రయాణం నరకం

- అడుగడునా గోతులతో వాహనదారులు ఇబ్బందులు



గోతులు పడిన రోడ్డు

ప్రజాశక్తి-గన్నవరం : చిక్కవరం రోడ్డు గతుకుల మయంగా మరింది. వర్షాలకు గోతుల్లో నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డుకు పలుసార్లు మరమ్మతులు చేసినా వెంటనే లేచిపోయాయి. చిక్కవరం, కొత్తగూడెం గ్రామాల మధ్య సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు కుంగిపోయి ఎత్తు, పల్లాలతో, గోతులమయంగా మారింది. దీంతో ఈ రోడ్డు మీద ప్రయాణమంటేనే వాహనదారులు భయ పడుతున్నారు. ఈ రహదారికి మరోపక్క పంట బోదెలు వుండటంతో వేగంగా వెళు తున్న వ్యాన్లు, కార్లు, బస్సులు, ఆటోలు నియంత్రణ తప్పి పంట బోదెలు, కాలువలోకి దూసుకెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళల్లో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టడంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్య వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ప్రస్తుత టీడీపీ ప్రభు త్వమైనా రోడ్ల అభివద్ధి. మరమ్మతులపై దష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రధానమైన రహదారి అభివద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ అన్నే లక్ష్మణరావు కోరారు.


వ్యవసాయ పనులు ప్రారంభం



బోర్ల కింద వరి నాట్లు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- గన్నవరం : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని రైతులు వ్యవసాయ పనులు ఆరంభించారు. నారు మడులు పోయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భూములు దున్నే పనిలో మరి కొందరు న్నారు. మండలంలో రెండు మీటర్ల నుండి నాలుగు మీటర్ల వరకు వర్షం పడిందని చెబుతున్నారు. దీంతో భూమి తడిసి ముద్దయ్యింది. ఎకరానికి రూ.600 చెల్లించి ట్రాక్టర్తో దుక్కులు చేయిస్తున్నారు. పెట్రోల్ రేట్లు పెర గడంతో రేట్లు పెంచామని ట్రాక్టర్ యజమానులు తెలిపారు. వరి విత్తనాలు నార్లు పోయడానికి సిద్ధంగా ఉంచారు. ఎంటియు 1061, బిపిటి 5204 వరి వంగడాలు మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ విత్తనాలు అందుబాటులో ఉంచలేదు. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 17 వేల హెక్టార్లలో వరి సాగవుతోంది. ఏలూరు కాలువ కింద ఏదు పంచాయతీలోనూ, మెట్టగ్రామాల్లోని చెరువులు నిండితే వరి వేస్తారు. కొండపావులూరు, గోపవ రపుగూడెం, పురుషోత్తపట్నం, చిన ఆవుటపల్లి గ్రామాల్లో మెట్ట పైర్లువేస్తున్నారు. విద్యుత్ మోటార్ల కింద నార్లు పోశారు. ఏలూరు కాల్వకు నీరు విడుదల చేయడంతో నార్లు పోయడాని కి రైతులు సమాయత్తం అవుతున్నారు. ఇంకా వర్షాలు పడితే చెరువులకు నీరువస్తుంది. పోలవరం కాలువకు నీరు విడుదల చేస్తే మోటార్ల ద్వారా నీరు పెట్టడానికి రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో మోటార్లు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మోటార్లతో పాటు విద్యుత్ సదుపాయాలు కల్పించాలని రైతులు కోరారు. తెంపల్లి, మెట్లపల్లి, మర్లపాలెం, వీరపనేనిగూడెం ఏరియాల్లో బోర్ల కింద నార్లు పోశారు. ఏదేమైనా వరి నాట్లు పడాలంటే ఆగస్టు వరకు ఆగాల్సిందే అని రైతులు చెబుతున్నారు. రైతులకు అవసరమైన వరి వంగడాలను అందుబాటులో ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రవేటు వ్యాపారులు అధిక రేట్లకు విత్తనాలు అమ్మకుండా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు. పలు గ్రామాల్లో బోర్ల కింద నాట్ల ప్రక్రియ మొదలైంది.

అవనిగడ్డ ఏరియా ఆస్పత్రి తనిఖీ



వైద్యులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో డయేరియా కు దారి తీసే ఏ ఒక్క అవకాశం ఇవ్వకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన అవనిగడ్డ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా పరిశీలన చేశారు. వైద్యులతో కలసి ఏరియా ఆసుపత్రిలో జనరల్ ఇన్ఫెక్షన్ పురుషుల మహిళల వార్డులు జనరల్ ఓపి వార్డులు పరిశీలి ంచారు. ప్రసూతి వార్డులో గర్భిణీలు బాలింతలను పరామర్శించారు. డయాలసిస్ కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న చికిత్స గురించి వైద్యులతో చర్చించారు. ఆసుపత్రి అభివద్ధి మరమ్మతులు గురించి త్వరలో ఆసుపత్రి అభివద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాగునీటి వనరులు వైద్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో డయేరియా ప్రజలైన నేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో అటువంటి అవకాశానికి తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో సమస్యాత్మకంగా ఉన్న తాగునీటి పథకాలను పరిశీలించి వాటి మరమ్మతులకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక డయేరియా కేసు వచ్చిన వెంటనే అధికారులు స్పందించి కేసు నమోదు అయిన గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించేలా సూచనలు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో అధికార యంత్రాంగం తాగునీటి పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. వైద్యశాల సోపాటెంట్ డాక్టర్ జయ కుమార్, వైద్యులు డాక్టర్ శైలేంద్ర, డాక్టర్ అశోక్ డాక్టర్ లలిత సిబ్బంది పాల్గొన్నారు.



ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం, సిఐటియు వినతి

పెనమలూరు : తాడికొండ మునిసిపాలిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెనమలూరు ఎంఎల్ఏ బోడే ప్రసాద్‌కు స్థానిక సిపిఎం, సిఐటియు నాయకులు వినతిపత్రం బుధవారం అందించారు. ఈసందర్భంగా సిపిఎం, సిఐటియు నాయకులు మాట్లాడుతూ యనమలకుదురు కొండ వెనుక పోరంబోకు భూమిలో కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న పేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. యనమలకుదురులోని శేషమాంబ ఆశ్రమ స్థలంలో గ్రంథాలయం నిర్మించాలని కోరారు. అలాగే కార్మికనగర్-1లోని తాడిగడప గ్రామంలో 1 అమ్మవారి గుడి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పేద కుటుంబాలకు ఉపయోగపడే విధంగా కల్యాణమండపం కట్టించాలని, అలాగే తాడిగడప సెంటర్‌లో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే తాడిగడప సెంటర్లఓ మహాత్మగాంధీ, అల్లూరి సీతారామరాజు, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. తాడిగడప మునిసిపాలిటీలో పనిచేస్తున్న తడి,పొడి చెత్త వ్యానుడ్రైవర్లను మునిసిపాలిటీలోకి తీసుకోవాలన్నారు. వినతిపత్ర అందించిన వారిలో యు. త్రిమూర్తులు, పి. పాతాళలక్ష్మీ, ఎం. కొండలరావు, జి. నరసింహారావు, వై. సరళ, ఖాసీ పాల్గొన్నారు.



కాల్వ గట్లకు మరమ్మతులు నిర్వహించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : క్యాంబెల్ కెనాల్ మండల పరిధిలోని శేరీ దగ్గు మిల్లి గ్రామంలో కాలువ గట్లు ధ్వంసం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జల వనరుల శాఖ మండలంలో ప్రతి సంవత్సరం నిర్వహించాల్సిన మరమ్మతులు గత రెండేళ్లుగా పనులు నిర్వహణ లోపించడంతో అనేక ప్రాంతాల్లో పంటకాలువగట్లు ధ్వంసం కావడం, గుర్రపు డెక్క, తూడు పేరుకుపోయింది. దగ్గు మిల్లి సమీపంలోని క్యాంబెల్ కెనాల్ పంట కాలువ ఇరుప్రక్కల గట్లు ధ్వంసం అయ్యాయి. కొద్ది రోజుల్లో పంట కాలువలకు సాగునీరు విడుదల కానుంది. మరమ్మతులు జరుగుకుండా సాగునీరు విడుదలయితే కాలువ గట్లు తెగిపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం సంభవిస్తే దగ్గు మిల్లి, కట్టవాని చెరువు, తాడిచర్ల, పలు గ్రామాల్లోని సుమారు 500 ఎకరాల పంట భూమి నీట మునిగి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు చెబుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు తెలియపరిచిన ఫలితం లేకపోయిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతితులు, అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల రైతులు జన్ను రాంబాబు, జన్ను వీరాంజనేయులు, ఉయ్యూరు మురళి, భూపతిన సునీల్, జన్ను నాగేశ్వరరావు, అబ్దుల్ సిరాజ్ పలువురు రైతులు తెలిపారు.

విద్యార్థినికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో అవనిగడ్డ ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థిని అల్లం శెట్టి లిఖిత స్టేట్ మూడవ ర్యాంకు సాధించడంతో ఆ బాలికను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సత్కరించారు. బుధవారం సాయంత్రం ఆయన స్వగహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో లిఖిత ను శాలువాతో సత్కరించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, విద్యార్థిని తండ్రి అల్లంశెట్టి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మైలవరం పరిధిలోని ఈలప్రోలు సెక్టార్ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కే పుష్పలత ఆదేశాల మేరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జీ రమాదేవి తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విధానం పిల్లలకు ఇచ్చే భోజనం మెనూ ప్రీస్కూల్ టైం టేబుల్ వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జి రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ సెక్టార్ రైతు పేట -1,2, విజయ టాకీస్ అంగన్వాడీ లు ప్రీ ప్రైమరీ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. సిడిపిఒ భాగ్యరేణుక ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ కరుణ, అంగన్వాడీ టీచర్లు డి.లక్ష్మి , బేబీ రాణి, శ్యామల పాల్గొన్నారు.





న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు: న్యాయవాది భూక్యా రామారావు పై ఈనెల 25వ తేదీ రాత్రి ఎ.కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో కొంతమంది వ్యక్తులు కొట్టి, తీవ్రంగా గాయపర్చిన సంఘటన ఖండిస్తూ తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులను బహిష్కరించారు. దోస్తులు వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్య దర్శి షేక్ గౌసుద్దీన్, సీనియర్ న్యాయవాదులు మొగపర్తి సత్యం, ఎం.రామమోహన్ రాజు, చింతల వెంకటరెడ్డి, రాజవరపు శ్రీనిసరావు, నాళ్ళా వెంకటసత్యనారాయణ, నాగుబండి రమేష్ బాబు, కోట జామలయ్య, రాజేంద్ర బాబు, వి.వెంకటేశ్వరరావు, భాస్కర్,హేమంత్, పి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-మైలవరం: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మతి చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం వెలగలేరులో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయవాడ రూరల్ మండల పరిధిలోని కొత్తూరు తాడేపల్లికి చెందిన వేటగిరి రాంబాబు (40) తన అల్లుడు చందు తో కలిసి ద్విచక్ర వాహనంపై వెలగలేరు మీదుగా విజయవాడ వైపు వెళుతున్నారు. అదే సమయంలో గుంటూరు జిల్లా తాడేపల్లి మండల పరిధి ఉండవల్లి గ్రామానికి చెందిన నాగ ఉదయ్ కుమార్ తన బైక్ పై విజయవాడ వైపు నుంచి వెలగలేరు వైపు వస్తున్నాడు. ఈ నేపథ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు వెలగాలేరు శివారులోకి రాగానే ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో వేటగిరి రాంబాబుకు తీవ్ర గాయాలు అవగా అతని అల్లుడు చందు కి, నాగ ఉదయ్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. ముగ్గురు క్షతగాత్రులను 108 వాహనంలో విజయవాడ తరలిస్తుండుగా రాంబాబు మార్గమధ్యంలోనే మతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న జి కొండూరు ఎస్సై షబ్బీర్ అహ్మద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వేలంపాట

ప్రజాశక్తి-వత్సవాయి: వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు చెందిన భూములకు వేలంపాట్ల నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి హేమలత దేవి తెలిపారు. ఈ నెల 28న వత్సవాయి మండలం భీమవరం గ్రామములోని సర్వే నెం.60లో 19.60 ఎకరాలకు భీమవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ఇందిరాదత్తు అధ్వర్యంలో జగ్గయ్యపేట, శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి జయప్రకాష్‌బాబు పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

ప్రజాశక్తి-విజయవాడ: గత రెండు, మూడు రోజుల నుంచి అడపాదడప కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు విజయవాడ నగరం చిత్తడిగా మారింది. దీంతో పారిశుధ్య సమస్య తలెత్తుతుంది. డ్రెయిన్లలో పేరుకుపోతున్న షిల్టు, పొంగిపొర్లుతున్న మ్యాన్‌హోల్స్‌తో మూడు సర్కిల్స్ ఏరియాల్లో మురికివాడల్లోని వీధులన్నీ కంపుకొడుతున్నాయి. కృష్ణా పరివాహక ప్రాంత పరిధిలో నిర్మించిన రిటైనింగ్ వాల్ కారణంగా ఇళ్లల్లోని మురుగునీరుతో పాటు వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రిటైనింగ్ వాల్ వెంట మోకాళ్ల లోతులో నిలబడిపోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వరద ముంప్పు నివారణకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టే సమయములోనే వేస్ట్ వాటర్‌ను సంప్‌లోకి మళ్లించి, అక్కడి నుంచి మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తూ నదిలోకి పంపించే మార్గంను అధికారులు పూర్తిగా విస్మరించారు. ఫలితంగా ఎక్కడ మురుగు నీరు అక్కడే నిలిచిపోయి.. పేదల ఇళ్ల ముందు శానిటేషన్ అధ్వానంగా తయారైంది. వారధి ఆనుకొని ఉన్న రాణిగారితోట 17వ డివిజన్ నుంచి 18, 16, తదితర డివిజన్లన్నీ మురుగునీటితో తీవ్ర ఇక్కట్లు పాలవుతున్నారు. వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలందరూ కాయకష్టంపై ఆధారపడి జీవించేవారు. రిటైనింగ్ వాల్ కారణంగా వరద ముంపు నుంచి బయటపడ్డామని ఆయా డివిజన్లలోని ప్రజలు వ్యక్తం చేసే లోపులోనే ...మరొక వైపున మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇళ్ల ముందే మురుగు తాండవిస్తుంది. కలుషిత నీటితో జిల్లాలోని జగ్గయ్యపేట, వత్సవాయి తదితర మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో డయేరియా ప్రభలి వైద్యశాలల పాలవుతున్నారు. అలాగే ఇటీవల మొగల్రాజపురం, కండ్రిక తదితర ఏరియాల్లో ప్రభలిన డయేరియాతో పలువురు మృత్యువాత పడగా, పెద్ద సంఖ్యలో వైద్యశాల పాలయ్యారు. ఇన్ని అనుభవాలు ఎదురవుతున్నా...కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంట తాండవిస్తున్న మురుగు నీటిని తక్షణం బయటకు పంపించే మార్గం నగరపాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులు చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మరొక వైపున పేదలు నివశిస్తున్న కృష్ణలంక, పటమట, వన్‌టౌన్‌లోని విజయా డైరీ ఏరియా, కబేళా, కొంత ప్రాంతాలు అధ్వాన్నంగా తయారయిన శానిటేషన్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేని కారణంగా ఎక్కడ వాటర్ అక్కడే నిలిచిపోయి...దోమలు పెరిగిపోతూ...పలు రకాల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు మాత్రం పేపరు ప్రకటనలు, మైక్ ప్రచారాలకే పరిమితం అవుతూ...శానిటేషన్ ప్రక్రియ మొక్కుబడిగానే ఆయా ప్రాంతాల్లో జరుగుతుంది. ధనిక వర్గాలుండే ప్రాంతాల్లో డ్రెయినేజి కానీ, వీధులు, రహదారులు, ఇతర మార్గాలు పరిశుభ్రంగా ఉంటున్నా కానీ... పేదల వాడలన్నీ మురికికూపాలుగా తయారవుతున్నాయి. అత్యధికంగా వైద్యశాలలున్న సూర్యరావుపేట ఏరియాలో డ్రెయినేజి వ్యవస్థ, అలాగే మ్యాన్‌హెూల్స్ పొంగిపొర్లుతూ వైద్యశాలల ఏరియాల్లోనే అధ్వాన్నంగా శానిటేషన్ ఎదురవుతుంది. మరొక వైపున వర్షపునీటిని బయటకు పంపించడానికి సరైన మోటార్ ఇంజిన్లు అందుబాటులో లేక, సదరు కార్మికులు తీవ్ర అవస్తలు ఎదుర్కొంటున్నారు. ఇళ్లల్లోని దోమలకు నివాసులు ఉండలేని వైనం నెలకొన్నది. ఇప్పటికయినా ముఖ్యంగా డ్రెయినేజివ్యవస్థను బాగు చేసి, ప్రజలను శానిటేషన్ సమస్య నుంచి బయటపడేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

తాళాలు పగులగొట్టి సామాను దాచేశారు

- న్యాయం చేయాలంటూ టీస్టాల్ నిర్వాహకుడి వేడుకోలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం శివాలయం సెంటర్‌లో తాను ఓ షాపు అద్దెకు తీసుకుని టీ స్టాల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తనకు 2026 వరకూ షాపు అగ్రిమెంట్ ఉన్నా కూడా సంబంధిత షాపు యజమానులు అర్థరాత్రి సమయంలో షాపు తాళాలు పగులగొట్టి సామాను తీసుకుపోయారని, దీనిపై భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పరిస్థితి లేదని బాధితుడు శీలం ఈశ్వరరెడ్డి గగ్గోలు పెడుతున్నాడు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని, షాపు ధ్వంసం చేసి, సామాగ్రి అపహరించిన వెంకటేశ్వరరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

ప్రమాదభరితంగా ఇండోర్ స్టేడియం



ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు కోకిలంపాడు రోడ్డులో గల ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రమాద భరి తంగా మారింది. నిర్వహణ సరిగా లేక పైనున్న ఇనుప పైపులు తుప్పు పట్టి వేలాడుతున్నాయి. ఉడెన్ కోర్టు లో చెక్క చెదలు పట్టింది. చిన్నపాటి వర్షానికి కూడా పైకప్పు కారుతూ అద్వాన్నంగా వుంది. పైపులు వేలాడు తూ కింద చెక్క తినడంతో కోర్టులో క్రీడాకారులు భయం భయంగా ఆడవలసి వస్తుంది. దీనిని వెంటనే శాప్ డిఎస్ డిఒ జోక్యం చేసుకుని మరమ్మత్తులు నిర్వహిం చాలని క్రీడాకారులు కోరుతున్నారు. దీంతోపాటు నెల వారీ వసూలు చేస్తున్న మెయింటినెన్స్ ఫీజుకు తగినట్లు సౌకర్యాలు కల్పించాలని క్రీడాకారులు కొరుచున్నారు. సార్వత్రిక ఎన్నికల నిమిత్తం సుమారు రెండు నెలలు ఎలక్షన్ అధికారులు ఇండోర్ స్టేడియాన్ని మూసివేయటం వల్ల కూడా కొంతమేర దెబ్బతిని ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

తిరువూరు ఛైర్మన్ పీఠం కోసం టిడిపి పావులు

ప్రజాశక్తి-తిరువూరు: వైసిపి ప్రభుత్వం ఘోర పరాజయం కావడంతో తిరువూరు నగర పంచాయతీని వైసిపి పాలక పక్షం నుండి ఛైర్మన్ పీఠాన్ని టిడిపి దక్కించుకునేలా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పావులు కదుపుతున్నారు. మెజారిటీ కౌన్సిలర్లను టిడిపిలోకి ఆహ్వానించే పనిలో ఉన్నారు. అందుకు వైసిపికి చెందిన 15వ వార్డు కౌన్సి లర్ మోదుగు ప్రసాద్ కు ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి గురువారం మీ ఇంటి కి భోజనానికి వస్తున్నానని చెప్పటమే. దీనితో గురువా రం 11, 15 వార్డుల్లో ఎమ్మెల్యే డ్రైనేజీలను పరిశీలించి న అనంతరం ప్రసాద్ తో పాటు మరో ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు టిడిపిలోకి ఎమ్మెల్యే సమ క్షంలో చేరుతున్నా రని తిరువూరు పట్టణంలో చర్చలు జోరుగాసాగాయి. ప్రసాద్ కూడా తన ఇంటి వద్ద భోజనాలు సిద్ధం చేసి ఉంచారు. ఎమ్మెల్యే మాత్రం అవార్డుల్లో డ్రైనేజీలు పరి శీలించిన తర్వాత తీరా ఎమ్మెల్యే రాకుండా వెళ్ళి పోవ టంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే నగర పంచాయతీ ఛైర్మన్ దక్కించుకునేందుకు వైసిపి నుండి అనుకున్నంత కౌన్సలర్లు టిడిపి లోకి రావటానికి నిర్ణయం తీసుకోవటంలో ఆలస్యం కావటంతో ప్రసాద్ ఇంటికి ఎమ్మెల్యే విందుకు వెళ్లలేదని తెలిసింది. అయితే టిడిపిలోకి వచ్చేది, లేనిది జులై 5వ తేదీ కల్లా తెలిచ్చి చెప్పమని ఎమ్మెల్యే చెప్పినట్లు ఒక కౌన్సిలర్ తెలిపారు. ప్రసాద్ ను ఛైర్మన్ చేయటానికి అయనతో పాటు 9 మంది కౌన్సిలర్లను టిడిపిలో చేర టానికి సిద్ధంగానే ఉన్నామని ఆయన చెప్పారు. 2021 మార్చి10వ తేదీన జరిగిన మున్సిపాల్టీ ఎన్నికల్లో మొత్తం 20 మంది కౌన్సిలర్లకు గాను వైసిపి 17 మంది, టిడి పి ముగ్గురు గెలుచుకున్నారు. దీనితో అప్పటి ఎమ్మెల్యే రక్షణనిధి మోదుగు ప్రసాదును ఛైర్మన్ చేసేందుకు ఏర్పా ట్లు చేసుకుంటున్నక్రమంలో మూడవ వార్డు నుండి గెలు పొందిన గత్తం కస్తూరిబాయి అధి ష్టానం నుండి ఆమో దం తెచ్చుకుని ఛైర్పర్సన్ గా కొనసాగుతున్నారు. అయి తే ఒప్పందం ప్రకారం రెండేళ్లు మాత్రమే ఆమె ఉంటా రని, ఆతర్వాత ప్రసాద్ ఛైర్మన్ అవుతాడని రక్షణనిది తెలిపారు. కానీ ఒప్పందం ప్రకారం రెండేళ్లు పూర్తయిన తర్వాత ఆమె రాజీనామాకు ససేమిరా అన్నారు. తాను అధిష్టానం నుండి ఐదు సంవత్సరాలు ఛైర్ పర్సన్ గా కొనసాగేందుకు అనుమతి తెచ్చుకున్నాను, నేను రాజీ నామా చేయనని కస్తూరిబాయి స్పష్టం చేయటంతో రక్షణనిధి 16 మంది కౌన్సిలర్ల చేత సంతకాలు చేయిం చుకొని అధిష్టానం వద్దకు వెళ్లారు. అధిష్టానం మాత్రం ఛైర్మన్ మార్పుకు అంగీకరించకపోవడంతో ప్రసాద్ ఆశ లు నీరుగారాయి. వైసిపి ప్రభుత్వం ఘోర పరాజయం చెంది టిడిపి అధికారం రావడంతో ఎమ్మెల్యే మున్సిపా లిటీపై దష్టి పెట్టారు. వైసీపీలో నగర పంచాయతీ ఛైర్మ న్ కోసం ఆశిస్తున్న ప్రసాద్ ను, ఆయనకు మద్దతుగా ఉన్న కౌన్సిలర్లను టిడిపిలోకి తీసుకొచ్చి ప్రసాద్ ను ఛైర్మన్ గా, టిడిపికి చెందిన కౌన్సిలర్ నాల్లా సురేంద్రను వైస్ ఛైర్మన్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరు గుతున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేకు టచ్ లో 14, 15,18 వార్డుల వైసీపీ కౌన్సిలర్లు ఇప్పటికే ఎమ్మెల్యే టచ్ లో ఉన్నారని వైసిపి నాయకులు చెబుతున్నారు. 9, 5, 6,13, 19, 20 వార్డుల కౌన్సిలర్లు కూడా టిడిపిలోకి వస్తున్నారని ప్రచారం జోరుగా జరుగుతుంది.

డ్రెయిన్ పూడికతీత

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఖాజీ మాన్యం ప్రధాన డ్రెయిన్ పూడికతీత పనులను బుధవారం ప్రారంభించారు. ప్రధాన డ్రెయిన్ చెత్త, ఇతర వ్యర్థాలతో పూడుకుపోయి వర్షా కాలంలో మురుగునీరు పారుదల స్తంభించిపోయి పక్కనే ఉన్న ఖాజీమాన్యాన్ని ముంచెత్తుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు చేపట్టిన పనులను మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ పర్యవేక్షించారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం అనాసాగరం, మునగచర్ల, అంబారుపేట తదితర గ్రామాలలో జాతీయ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. నందిగామ సిఐ హనీష్, ఎస్ఐలు పోలీసులు దగ్గరుండి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.

సిఐను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఉమామహేశ్వరరావుని గురువారం టిడిపి ఎన్టీఆర్ జిల్లా మీడియా ఇన్‌చార్జ్ యేదుపాటి రామయ్య, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

విత్తన దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరులోని పలు విత్తనాల షాపులను అంతర్గత స్క్వాడ్ ఎం.శ్రీనివాసరావు గురువారం మండల వ్యవసాయ అధికారిని పి.పద్మతో కలిసి గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టరు, ఇన్వాయిస్ లు, సోర్స్ సర్టిఫికెట్ లు, బిల్లు పుస్తకాలు పరిశీలించారు. గరిష్ఠ అమ్మకపు ధర కన్నా ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన డీలర్లను హెచ్చరించారు. ప్రతిరోజూ స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని, విత్తనా లు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశించారు.



మురుగుతో అగచాట్లు ఎన్నాళ్లు..?

ప్రజాశక్తి- గన్నవరం : ఏ గ్రామంలో చూసినా ఏమున్నది గర్వకారణం... పారని మురుగు కాల్వలు..చెత్తా, చెదారం వేయడంతో కుళ్లి కంపు కొడుతున్న డ్రైనేజీలు.. పూడి పోయిన తూములతో రోడ్ల మీదకు వస్తోన్న మురుగు నీరు.. దోమలు, పందుల స్వైర విహారం. ప్రజలకు అంటు రోగాలు.. ఇవీ గ్రామాల్లో కనిపి స్తున్న ప్రధాన సమస్యలు. గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. మురుగు కాలవల్లో నీరు నిలిచిపోతుంది. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం, విమానాశ్ర యానికి కేంద్రమైన కేసరపల్లి, రైల్వే స్టేషన్లో కేంద్రమైన ముస్తాబాద, తెంపల్లి, చిన్నావుటపల్లి పంచాయతీల్లో డ్రైనేజీలే పెద్ద సమస్యలు ఉన్నాయి. కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు వేస్తున్నా.. డ్రైనేజీలు కట్ట కుండా వదిలేస్తున్నారు. దీంతో ఇళ్లలో వాడిన నీరంతా బయకొచ్చి మురుగు కాల్వల్లో నిలిచిపోతుంది. వాటిల్లో చెత్తా, చెదారం పారేయటంతో కుళ్లి పోయి దుర్వాసన వస్తోంది. దోమలు వద్ది చెందిరోగాలు పంచుతున్నాయి. ప్రభుత్వం మాటలతో కాలం గడిపేస్తోంది. దీంతో మురుగు సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.


బుద్ధవరం రోడ్డు తూము పూడిపోయి నిలిచిన నీరు


వీనస్ రోడ్డులో రోడ్డు మీదరు వస్తున్న మురుగు

విత్తనాలను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - దుగ్గిరాల : అనుమతి లేకుండా విత్తనాలు అమ్మిన అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని మండల వ్యవసాయ అధికారి పి శిరీష అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఆమె విత్తనాలు అమ్మే దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద కొండూరు గ్రామంలోని విత్తనాలు అమ్మే షాపులో రెండు కంపెనీలకు చెందిన వరి విత్తనాలను శాంపిల్స్ తీశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని కోరారు. ఈ సందర్భంగా షాపుల లైసెన్సు వ్యాలిడిటీ విత్తన నిల్వలు సోర్స్ సర్టిఫికెట్ స్టాక్ రిజిస్టర్ బిల్లు పుస్తకాలు తదితర రికార్డులను పరిశీలించారు. గురువారం నుండి రైతు భరోసా కేంద్రాలలో ఏపీ సీడ్స్ వారి ద్వారా సరఫరా చేసిన వరి విత్తనాలు విక్రయిస్తున్నారని ఆమె తెలిపారు. మండలానికి 253 క్వింటాళ్ళ విత్తనాలు అవసరం అవుతాయని ఇండెంట్ పెట్టినట్లు ఆమె తెలిపారు. సకాలంలో రైతు భరోసా కేంద్రాలకు విత్తనాలు వచ్చాయని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆధార్ కార్డు పాస్ పుస్తకం జిరాక్స్ ద్వారా రైతు భరోసా కేంద్రాల నుండి రైతులు తీసుకోవచ్చునన్నారు.

డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో సెల్ఫీ కాంటెస్ట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి : నవజీవన్ బాల భవన్ ఆద్వర్య ంలో మంగళగిరి లోని నిర్మలా జూనియర్ కళాశాల, విజేపీ అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచార వారోత్సవాలలో భాగంగా గురువారం వినూత్నంగా 'డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో' సెల్ఫీ కాంటెస్ట్ విద్యార్థులతో నిర్వహిం చటం జరిగింది. విద్యార్థులు అందరు నేను డ్రగ్ ఫ్రీ సూపర్ హీరో అని ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో నిర్మలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే అవగాహన కలిగి ఉండాలని, ప్రతిఒక్కరు విలువలతో ఉండాలని అన్నారు. కుటుంబ విలువలు, శారీరక, మానసిక ఆరోగ్యాల ప్రాధాన్యతను దష్టిలో ఉంచుకొని అడుగులు వేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి అని అన్నారు. మాదకద్రవ్యాల వలన జీవితాన్ని ఎంతగా ప్రభావితం చేస్తాయో, ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో ముందుగానే తెలుసుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని అన్నారు. నవజీవన్ బాల భవన్ జిల్లా కోఆర్డినేటర్ బి రమేష్, వి జె పి అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాల డైరెక్టర్ , ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంతో ఉన్నతమైన భవిష్యత్తును ఆశించే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు. కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ నిర్మల జూనియర్ కళాశాల అధ్యాపకులు ఏ ప్రసాద్, విజెపి అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస ప్రోగ్రాం ఆఫీసర్ రవీంద్రనాథ్, నవజీవన్ జోనల్ కోఆర్డినేటర్ డి విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహం మంజూరుకు కృషి : ఈడీ


వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నారా యణరావునగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్ని ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన నిరుపేద ఎస్సీ కుటుంబానికి తమ కార్పొరేషన్ ద్వారా సహాయం చేస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.ప్రకాశరావు ప్రకటించారు. గురువారం చల్లపల్లి నారాయణ రావు నగర్ ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదం జరిగిన ఎస్సీ మహిళ గరికపాటి యశోధ గహాన్ని సిబ్బందితో కలిసి సందర్శించి బాధితులను పరామర్శిం చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పూరిల్లు పూర్తిగా కాలిపోయి కట్టు బట్టలతో మిగిలిపోయామని వివరించారు. ఈసం దర్భంగా ఈడీ ప్రకాశరావు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సహాయం, ప్రభుత్వం ద్వారా పక్కా గహం మంజూరుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, లైబ్రేరియన్ వై.శివరామప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ వేడుకలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-నందివాడ(గుడివాడ) : సంక్షేమ ఆద్యుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయంగా పయనిస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం తుమ్మలపల్లిలో సర్పంచ్ రాధాకష్ణ, గ్రామ టిడిపి ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహా విష్కరణ ప్రథమ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే రాము గ్రామ సెంటర్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళు లర్పించి గ్రామస్తులతో కలిసి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం టిడిపి జెండాను ఎగరవేసి, వార్షికోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి పాల్గొన్నారు.

దళిత ఉద్యమ శిఖరం బొజ్జా తారకం

ప్రజాశక్తి-గుంటూరు : న్యాయ వత్తిని ఆయుధంగా చేసుకొని దళిత బహుజన హక్కులే మానవ హక్కులు అని ఆంధ్ర రాష్ట్రంతో పాటు అంతర్జాతీయంగా ఎస్సీ, ఎస్టీ సమస్యలను ఎలుగెత్తి చాటిన గొప్ప మేధావి బొజ్జా తారకం అని భీమ్‌భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు.గురువారం అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో బొజ్జా తారకం 83వ జయంతి సభ సంఘం నాయకులు డి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ బొజ్జా తారకం హైకోర్టు న్యాయవాదిగా కొనసాగుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆంధ్ర రాష్ట్రమంతా వ్యాపింప జేయటానికి కృషి చేశారని, 1985 కారంచేడు దళితులపై మారణ హోమానికి నిరసనగా దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉద్యమ నిర్మాణంలో తన వంతు పోరాటాన్ని కొనసాగించారని, డాక్టర్ కత్తి పద్మారావుతో పాటుగా కేజీ సత్యమూర్తి, గద్దర్ లాంటి ప్రముఖ ఉద్యమకారులతో పనిచేశారన్నారు. కార్యక్రమంలో బిసి మహాజన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి, బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.


బొజ్జా తారకం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

రోడ్లపైకి ఆవులను వదిలితే యజమానులపై చర్యలు : కమిషనర్


మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి : రోడ్లపైకి ఆవులను వదులుతూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల్ కుమార్ హెచ్చరించారు. గురువారం నిర్మల్ కుమార్ కార్పొరేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై ఆవులు సంచారం అధికంగా ఉండటం వలన వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు పాటు ట్రాఫిక్ కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ఆవుల యజమానులతో సమావేశం నిర్వహించి 24 గంటల్లో ఆవులను ఆయా ఆవరణలో గృహాలలో ఉంచుకోవలసినదిగా ఆవుల యజమానులకు నోటీసులు అందజేశామని తెలిపారు. నేటి నుండి వీధుల్లో ఆవులు కనిపించినట్లయితే ప్రజారోగ్య దృష్ట్యా వాటిని గోశాలకు తరలిస్తామని నిర్మల్ కుమార్ ఆవుల యజమానులను హెచ్చరించారు.

ఘనంగా ఛటర్జీ జయంతి

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రసిద్ధ రచయిత, భారత స్వాతంత్ర్య సమరయోధులు బంకించంద్ర ఛటర్జీ 187వ జయంతినీ, పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్ర వ్యవస్థాపకులు, ఆంధ్ర యూని వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వేంకటేశ్వర యోగి గురుజీ బంకించంద్ర ఛటర్జీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీవేంకటేశ్వర యోగ సేవా కేంద్రం,వివేకానంద విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా వేంకటేశ్వర యోగి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమర శంఖారావం, వందేమాతర గీతంతో ఆరంభం అయింది అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఆనందమఠం అనే నవలలో ఈ గీతం ఉందని, ఆనాడు భారతీ యులు వందేమాతర గీతాన్ని ఉద్యమ గీతంగా స్వీకరించారని తెలియజేశారు. కార్యక్రమంలో యోగా కేంద్ర ఉప ప్రధాన ఆచార్యులు మంద్రు శ్రీనివాస కుమార్, కార్యదర్శి ఏ.రత్నకుమారి, శిరందాసు విజయభాస్కం పాల్గొన్నారు.

పింఛను పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో వచ్చే నెల 1 తేదీన సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం అమలుపై గురువారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనర్ వి నిర్మల్ కుమార్ నగరపాలక సంస్థ పరిధి లోని అన్ని సచివాలయముల అడ్మిన్ సెక్రటరీ ల తో , వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పింఛన్లు సజావుగా జరిగేలా అందరూ కష చేయాలని కోరారు.ఉదయం 6 గంటల నుండి తప్పనిసరిగా పెన్షనర్ల ఇంటి వద్దకే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా నోడల్ ఆఫీసర్లని నియమిస్తామని తెలిపారు.ఒక్కొక్క ఉద్యోగి 50 గహాల చొప్పున కేటాయించటం జరిగిందని అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆయన ఆదేశించారు.ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రణాళిక ప్రకారము ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకుండా వారికి ముందస్తు సమాచారం అందచేసి ఎటువంటి అవకతవకలు లేకుండా పంపిణీ కార్యక్రమం విజయవంతం పూర్తి చేయాలని ఏవైనా సమస్యలు ఎదురైనట్లతే వెంటనే పై అధికారుల దష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ సమావేశం లో డిప్యూటీ కమిషనర్ బి శివారెడ్డి, సూపరింటెండెంట్ లు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టినగర్‌లో అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం శ్రీ నగరాల మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కళ్యాణ మండపంలో సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



52వ డివిజన్లో ప్రజాదర్బార్

ప్రజాశక్తి-వన్‌టౌన్: 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కోమల విలాస్ సెంటర్ లోపల గుర్రాల వారి వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్షాకాలం వల్ల సీజనల్ జ్వరాలు, కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తమ సమస్యలను వివరించారు.



విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేదరికం నిర్మూలనకు విద్య దోహదపడుతుందని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి పేర్కొన్నారు. గురువారం గాంధీజీ హైస్కూల్ విద్యార్థులకు ఆయన కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. రిజిస్టర్‌లో సంతకం చేయని ఉపాధ్యాయుల గురించి వివరాలు అడిగారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి శ్రీరామ్ పట్నాయక్, బోగవల్లి శ్రీధర్, పోతిన బేసు దాడి అప్పారావు, ఎం ఎస్ బేగ్, సారేపల్లి రాధాకృష్ణ, తిరుపతి అనుషా సురేష్ పాల్గొన్నారు.



రేపు లోక్ అదాలత్

ప్రజాశక్తి-మైలవరం: ఈ నెల 29వ తేదీన జరిగే జాతీయా లోక్ అదాలతను జయప్రదం చేయాలని మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి శివ పార్వతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైలవరం కోర్టు పరిధిలో రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంకు కేసులు రాజి చేసుకుని కక్షిదారులు సమయం డబ్బు ఆదా చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంప చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఆర్‌టిసి కాలనీలో గాలి, వర్ష ప్రభావానికి రోడ్డుపై పడిన కంప చెట్లు వల్ల ప్రజలకు ఇబ్బంది, ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అధికారులకు తెలియజేయడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు గురువారం వేపాలవాగు బ్రిడ్జి వద్ద నుండి హైవే వరకు పడిపోయిన కంప చెట్లు తొలిగించారు. ఇంకా ఇళ్ల మధ్యలో ఉన్న కంప చెట్లు కూడా తొలిగిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-నందిగామ: డ్రగ్స్‌ని వాడి జీవితాలను పాడు చేసుకోవద్దని డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ సత్యనారాయణ తెలిపారు. గురువారం నందిగామలో పలు విద్యా సంస్థల కూడళ్లలో డ్రగ్స్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు సీఐ సత్యనారాయణ, ఎస్సై నాగేంద్ర కృష్ణ, శ్రీ అక్షర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, ప్రిన్సిపాల్ పాపారావు పాల్గొన్నారు.

విజయవాడ యువకుల ప్రపంచ రికార్డు

కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని అభినందన



ప్రజాశక్తి-వన్‌టౌన్: భారతదేశంలో వున్న ప్రపంచ వారసత్వ సంపద పట్ల భారతీయుల్లో అవగాహన కల్పించే దిశగా భారతదేశంలో వున్న పురాతన ప్రపంచ వారసత్వ కట్టడాలను అతి తక్కువ సమయంలో సందర్శించి రికార్డు సృష్టించిన బెజవాడకు చెందిన ఇద్దరు యువకులను కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం అభినందించారు. ఇలాంటి రికార్డులను ఇంకా ఇంకా ఎన్నో సష్టించాలని ఆయన ఆ ఇద్దరు మిత్రులను దీవించారు. కష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ డిస్పాచ్ విభాగంలో గత 12 సంవత్సరాలుగా రోజువారీ పనివారాలుగా విధులు నిర్వహిస్తున్న మోటపోతుల ఉదయ్ నాగభూషణం, షేక్ నాయుమ్ పాషా గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో చారిత్రాత్మక ప్రదేశాలు పర్యటించడం అలవాటుగా మారింది. ఈ నేపద్యంలో ప్రపంచ వారసత్వం సంపదగా ప్రకటించిన పురాతన కట్టడాలను భారత కరెన్సీ నోట్లుపై ముద్రించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ ఇద్దరు మిత్రులు అతి తక్కువ సమయంలో వాటిన్నింటినీ పర్యటించారు. ఇద్దరూ వరల్డ్ రికార్డు ఇండియా, ఇండియాస్ వరల్డ్ రికార్డు, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, సాధించారు. అయితే తమ కృష్ణా మిల్క్ యూనియన్‌లో పనిచేస్తున్న ఈ ఇద్దరు యువకులు గురువారం మర్యాద పూర్వకంగా ఛైర్మన్ చలసాని ఆంజనేయులుని ఆయన ఛాంబరులో కలవగా వారిని ఆయన అభినందించారు.

ఎఒఐలో అపెండిక్స్ కేన్సర్‌కు చికిత్స విజయవంతం



ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

అపెండిక్స్ కు వేరే హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న ఎక్స తరువాత తీవ్రమైన కడుపు నొప్పి, బొడ్డు హెర్నియా ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న 54 ఏళ్ల పురుషునికి కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ)లో విజయవంతంగా చికిత్స అందించినట్లు డాక్టరు విజయ్ కోడూరు తెలిపారు.హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రోగి లో-గ్రేడ్ మ్యూకినస్ అపెండిషియల్ నియోప్లాజమ్ అనే అపెండిక్స్‌లో ఉద్భవించే అరుదైన క్యాన్సర్ తో బాధపడుతున్నాడు అన్నారు.. రోగి పొత్తికడుపు నుండి క్యాన్సర్ కణజాలాన్ని తొలగించడానికి సైటోరేడక్టివ్ సర్జరీ చేయించుకున్నాడని తెలిపారు.. దీనిలో భాగంగా పెద్దప్రేగు, పెరిటోనియం యొక్క భాగాన్ని తొలగించడం చేశారని . దీని తర్వాత హైపర్‌థెర్మిక్ ఇంట్రాపెరిటోనియల్ కీమోథెరపీ (హెచ్ఐపీఈసీ) చేశారని చెప్పారు.. ఆ భాగంలో మిగిలిన క్యాన్సర్ కణాలను తొలగించడానికి ఉదర కుహరానికి హైపర్‌థెర్మిక్ కీమోథెరపీ చికిత్స చేయబడింది. అన్నారు .ఈ సంక్లిష్ట ప్రక్రియను డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి, డాక్టర్ విజయ్ కోడూరు నేతత్వంలోని ప్రత్యేక శస్త్రచికిత్స బందం నిర్వహించింది అని తెలిపారు, డాక్టర్ మదుల టి, డాక్టర్ ఉమాతో కూడిన అనస్థీషియా బందం వీరికి సహకరించారని అన్నారు.



యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గంపలగూడెం: సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు గంపలగూడెం మండల యూటీఎఫ్ అధ్యక్షులు గౌరరాజు కోటేశ్వరరావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా విభాగాలుగా పర్యటించి, సభ్యత్వాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు డి అపర్ణ, మండల ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏడుకొండలు, సభ్యులు కోట శ్రీనివాసరావు, కె రజిని పి.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్రితసాయిలో రక్తదానంపై అవగాహన



ప్రజాశక్త-కంచికచర్ల

రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని శారద సర్వీస్ సొసైటీ ఫౌండర్, తెనాలి సత్య సాయి నర్సింగ్ హోమ్ డాక్టర్ డి.శారద అన్నారు. పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం తెనాలి శారద సర్వీస్ సొసైటీ సౌజన్యంతో రక్తదానం ఆవశ్యకతపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్త దానం ఆవశ్యకతను, రక్తం లోని ప్లేట్ లెట్స్ ప్లాస్మా, రెడ్ బ్లెడ్ సెల్స్ ను ఏ విధంగా, ఎవరెవరికి ఉపయోగించవచ్చో వివరించారు. సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరక్క పోవడం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయని, వీటిని ఆపాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్. శశిధర్, డైరెక్టర్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ పి. చిరంజీవి పాల్గొన్నారు.

వంగడాల విక్రయాల్లో జాగ్రత్త పాటించాలి : ఎడిఎ




ప్రజాశక్తి-గంపలగూడెం

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అమ్ముతున్న వరి, పత్తి, మిరప వంగడాల్లో ఎటువంటి సమస్యలు వచ్చినా షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం ఎడిఎ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పలు గ్రామాల్లో పర్యటించి ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ వంగడాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, మొలక శాతాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి బి సాయిశ్రీ పాల్గొన్నారు. మండలంలోని మేడూరు గ్రామంలో ఉన్న రెండు విత్తన షాపుల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అందులో భాగంగానే ఎడిఎ పర్యటించగా రెండు దుకాణాలకు తాళాలు వేయడాన్ని గమనించినట్లు తెలిసింది. ఈ విషయమై ఫోన్ ద్వారా సదరు దుకాణదారులతో మాట్లాడి విజయవాడ రావాలంటూ ఆదేశించినట్లు సమాచారం.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం



ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ